

10న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

మే 10వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక మొత్తంలో మోటారు వాహనాల యాక్సిడెంట్ కేసులను పరిష్కరించేందుకు, బాధితులకు తగు పరిహారం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి వివిధ బీమా సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ మేరకు పెండింగ్‌లో ఉన్న మోటారు వాహనాల యాక్సిడెంట్ కేసులను గుర్తించి ఆ జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలన్నారు. త్వరలో నిర్వహించనున్న ముందస్తు లోక్ అదాలత్ సమావేశాల్లో బీమా సంస్థల వారు, యాక్సిడెంట్ కేసుల్లోని బాధితులు, ఇరు పక్షాల న్యాయవాదులు పాల్గొవాలని అన్నారు.

త్వరలో మద్యం పర్మిట్ రూములు..


- ముందుగా గ్రామాల్లో సిట్టింగ్ రూమ్స్
- స్థానికులు, అధికారుల నుంచి అభ్యంతరం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలోని వైన్ షాపులకు త్వరలో పర్మిట్ రూముల ఏర్పాటుకు అనుమతి లభించనుందా..? అంటే ఔననే సమాధానం విన్పిస్తోంది. ప్రస్తుతం వైన్ షాపుల్లో దర్జాగా మద్యం కొనుగోలు చేసిన మందుబాబులు ఇష్టానుసారగా రోడ్లపై మద్యం సేవిస్తున్నారు. రోడ్డు పక్కన.. నిర్మానుష్య ప్రదేశాలలోనూ, చేలల్లోనూ, ఇలా ఎక్కడ పడితే అక్కడ మద్యం సేవించడం తరచూ చూస్తూనే ఉన్నాం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేయడానికి రంగం సిద్ధం చేస్తోంది. మందు బాబులు పర్మిట్ రూమ్‌లలో దర్జాగా సేవించేలా విధి విధానాలను రూపొందిస్తోంది. ప్రభుత్వ అనుమతితో పర్మిట్ రూమ్‌లకు రంగం సిద్ధమవుతోంది. త్వరలో అందుబాటులోకి రానున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అయితే ఇప్పటికే కొన్ని మద్యం దుకాణాల్లో నిబంధనలకు వ్యతిరేకంగా పర్మిట్ రూమ్‌లు నిర్వహిస్తున్నారనే బహిరంగ రహస్యం. అయితే అధికారికంగా సిటింగ్ రూమ్‌లు లేక పోవడంతో మద్యం కొనుగోళ్లపైనా ప్రభావం ఉంటోందని, తద్వారా ప్రభుత్వం ఆదాయం కోల్పోతుందని అధికారులు చెబుతున్నారు. సిటింగ్ రూమ్‌లు ఇస్తే మద్యం అమ్మకాలు ఇంకా పెరిగే అవకాశం ఉంటుందని కూడా చెబుతున్నారు.

జిల్లాలో 138 మద్యం దుకాణాలు

జిల్లాలో 138 మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. వేలం ద్వారా మద్యం దుకాణాల లైసెన్స్‌లు కేటా యించారు. అప్ప ట్లోనే సిట్టింగ్ రూమ్ లకు పర్మిషన్ ఇచ్చి ఉంటే జిల్లాలో సుమారు రూ.10 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చేదని తెలుస్తుంది. దుకాణానికి వచ్చి సిటింగ్ రూమ్‌ల ఏర్పాటుకు రూ.5 లక్షలు ధరగా గతంలోనే ప్రభుత్వం నిర్ణయించింది. కానీ సిటింగ్ రూమ్‌లు ఇవ్వడానికి సంశయించారు. కానీ మందు బాబుల్లో వ్యతిరేకతతోపాటు మద్యం అమ్మకాలు మందకొడిగా సాగడంతో గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. కొద్దిరోజుల్లోనే సిటింగ్ రూమ్‌ల ఏర్పా టుకు ప్రయ త్నాలు శరవేగంగా సాగుతున్నాయి.



బార్ యజమానుల వ్యతిరేకత

మద్యం దుకాణాల వద్ద సిటింగ్ రూమ్‌లు ఏర్పాటు చేస్తే బార్‌కు వచ్చేవారి సంఖ్య తగ్గుతుందని బార్ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం దుకాణాల్లో ధర తక్కువ ఉండడంతోపాటు తినుబండారాలు అందుబాటులో ఉండడం వల్ల బార్ల వైపు ఎవరూ చూడరని చెబుతున్నారు. బార్‌లలో క్వార్టర్‌కు రూ.30 నుండి రూ.50 వరకు అదనంగా వసూలు చేయడం వల్ల మందుబాబులు ఎక్కువ శాతం మద్యం దుకాణాల వైపే చూస్తున్నారు. తాజాగా బార్‌ల నిర్వహకులు డిస్కౌంట్‌లు సైతం ప్రకటించినా ఫలితం లేకపోయిందనే అభిప్రాయం వారిలో వ్యక్తమవుతోంది. అయితే కొద్ది రోజుల్లో బార్‌ల లైసెన్స్‌ల గడువు పూర్తవుతుంది. వైన్ షాపులలో పర్మిట్ రూమ్‌ల ఏర్పాటు నేపథ్యంలో బార్‌ల లైసెన్స్‌ల ఫీజులు తగ్గించే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. ఏదేమైనే మద్యం వ్యాపారానికి ప్రభుత్వం తలుపులు బార్లా తెరించిందని సుస్పష్టమవుతోంది.

తొలుత గ్రామాల్లో అనుమతి..

బార్‌ల నిర్వాహకుల సమస్యను దష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందుగా గ్రామీణ ప్రాంత మద్యం దుకాణాలకు సిటింగ్ రూమ్ అనుమతి ఇవ్వనున్నట్లు సమాచారం. కొంతకాలం అనంతరం పట్టణాలకు కూడా సిట్టింగ్ రూమ్‌లు ఏర్పాటు చేసే విధంగా ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. సిటింగ్ రూమ్‌ల ఏర్పాటుకు అన్ని దుకాణాలకు ఒకేవిధంగా రూ.5 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఉంటుందా.. లేక గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు వేర్వేరు ఫీజులు ఉంటాయా అనే స్పష్టత లేదు. సిటింగ్ రూమ్‌ల ఏర్పాటు కోసం కసరత్తు ప్రారంభమైందనే తెలుస్తుంది.

ఉత్తర్వులు వస్తేనే అనుమతులు

ఉత్తర్వులు వస్తే సిట్టింగ్ రూములకు అనుమతి కల్పిస్తాం. సిటింగ్ రూమ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. సిటింగ్ రూమ్‌లు లేకపోవడం వల్ల మద్యం సేవించేవారు ఎక్కడబడితే అక్కడ సేవించి ప్రజలను ఇబ్బందులకు గురి చేసేవారు. ఆ పరిస్థితులను దష్టిలో పెట్టుకుని ప్రభుత్వం త్వరలోనే సిటింగ్ రూమ్‌ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది.

- రాహుల్ ఎక్సైజ్ శాఖ అధికారి

పాలనా అంశాలపై సిఎస్ సమీక్ష

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద అమరావతి నుంచి గురువారం పలు పాలనా అంశాలపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్షించారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్‌పి డి.నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ వర్షాకాలంలో నిర్మాణ పనులకు సంబంధించి ఆటంకం లేకుండా జిల్లా పరిధిలో 18 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులోకి తీసుకుని రానున్నట్టు తెలిపారు. సాండ్ బ్యాంకుల ద్వారా వర్షాకాలం కోసం వినియోగదారునికి ఇసుకను అందుబాటులో ఉండేలా, సదరు కార్యకలాపాలపై పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా వేసవి కాలంలో ఎక్కడా తాగునీటి సరఫరాకు ఎటువంటి ఆటంకాలూ లేకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. మున్సిపల్, మండల, గ్రామ స్థాయి అధికారులు తగిన ముందస్తు జాగ్రత్తలతో ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పౌర సేవలు, ప్రజా సమస్యల పరిష్కార మార్గంలో ఒకే అధికారి, సిబ్బందిపై పలుమార్లు ఫిర్యాదులు వస్తున్న విషయంలో సంబంధించిన ఉద్యోగులకి తగిన జవాబుదారీతనం ఉండేలా కౌన్సెలింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో పెన్షన్ పంపిణీకి సంబంధించి సంతృప్త స్థాయిపై మూడు నెలల నుంచి 505 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో మొదటి నెలలో 49, రెండో నెలలో 151, మూడో నెలలో 304 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. వాటిలో 26 మందిపై పలుమార్లు ఆరోపణల నేపథ్యంలో వారిని పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థపై జిల్లావ్యాప్తంగా 69 ఫిర్యాదులు రాగా, ఐదు కంటే ఎక్కువ ఫిర్యాదులు వొచ్చిన రేషన్ డీలర్లు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు. వారిని పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి ఆసుపత్రుల సేవలందించే క్రమంలో డాక్టర్లు, సిబ్బంది మానవ వనరులు 76.73 శాతం సంతప్తితో ఉన్నట్టు తెలిపారు. దశల వారీగా నూరుశాతం ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి, హౌసింగ్ పీడీ ఎస్.భాస్కర్ రెడ్డి, డిపిఒ వి.శాంతమణి, టి.రాధిక, డిఎల్‌డిఒలు పి.వీణాదేవి పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్‌పి

గ్రావెల్ మాఫియా వ్యవహారం కలకలం

ప్రజాశక్తి-సీతానగరం

మండలంలో గ్రావెల్ మాఫియా వ్యవహారం కలకలం రేపుతోంది. నల్లగొండ గ్రామంలో దళితులకు చెందిన డి పట్టా భూముల్లో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్న యంత్రాలు, లారీలను ఇటీవల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ తవ్వకాల్లో జనసేన పార్టీ మండల స్థాయి నాయకులకు సంబంధం ఉందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ కారణంగానే పోలీసులు కేసు నమోదు చేయడంలో జాప్యం చేస్తున్నారని బాధితులు, దళిత సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ పలుకుబడి కారణంగానే పోలీసులు నిందితులపై కేసు నమోదు చేయకుండా జాప్యం చేస్తున్నారని దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అక్రమ తవ్వకాలు జరిపిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దళిత సంఘాలు సైతం పెద్ద ఎత్తున నిరసనలకు దిగుతున్నాయి. దళితుల భూములను అక్రమంగా తవ్విన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాయి. గ్రావెల్ తవ్వకాల వల్ల తమ భూములు తీవ్రంగా నష్టపోయాయని దళిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రావెల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా 'మార్ని'



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మార్ని వాసుదేవరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1959 నుంచి 60 వరకు చిట్టూరి ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో సిపిఎంలో పని చేశానని, తరువాత జనతా పార్టీ, తరువాత 1982లో టిడిపి ఆవిర్భావం నుంచీ పార్టీలో ఉన్నట్టు తెలిపరాఉ. 2014లో టిడిపి మండల అధ్యక్షునిగా, 2019 ఎన్నికల తర్వాత పార్లమెంటరీ ఉపాధ్యక్షునిగా పని చేస్తున్నట్టు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చియ్య చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు.



జెండాలు పాతుతున్న రామకృష్ణ తదితరులు

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

నగరంలో ఆవ పరిసర ప్రాంతాల్లో 26 ఎకరాల ప్రభుత్వ భూమిని లీజు పేరుతో కబ్జా చేయడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారని, ఈ స్థలాలను అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఇంటి స్థలం కోసం పేదల గోడు పేరుతో సిపిఐ జిల్లా సమితి నాయకత్వంలో గురువారం ఆవ నుంచి అర్జీదారులతో ప్రదర్శనగా బయలుదేరి మేకల గమేళా ఆనుకుని ఉన్న 16 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పేదలకు పంచాలని భూ పరిరక్షణ పోరాటం నిర్వహించారు. అనంతరం అక్కడ ఎర్రజెండా పాతారు. తొలుత బహిరంగ సభలో రామకృష్ణ మాట్లాడారు. గత ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం పేదలకు రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలకు మూడు సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చిందని ఇప్పటివరకు మంగళగిరి మినహా ఎక్కడ ఈ హామీలను నెరవేర్చలేదని తెలిపరాఉ. రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల స్థలాల కోసం ఇప్పటికే 8 మాసాలుగా ఆందోళనలు చేస్తున్నామని ఆయన తెలిపారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడారు. జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, కె.సత్తిబాబు, కుంద్రపు రాంబాబు, వి.కొండలరావు, సప్పా రమణ, పి.లావణ్య, కె.శ్రీనివాస్, పి.త్రిమూర్తులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య ఉద్యోగుల ఆందోళన

ప్రజాశక్తి-నల్లజర్ల

మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా పని చేస్తున్న ఉద్యోగుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఎపి వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు జివివి.ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎపి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారం నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిరసన కార్యక్రమంలో ప్రసాద్ మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం, ఆరేళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో పని చేస్తున్న ఎంఎల్‌హెచ్‌పి/సిహెచ్‌ఒలను తక్షణమే క్రమబద్ధీకరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ చెయ్యాలన్నారు. 2019 నుంచి గ్రామీణ ప్రజల ప్రజారోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్యం మందిరాల్లో పని చేస్తున్న వీరు రెండేళ్లుగా జీతాల విషయంలో తీవ్ర నిరాశగా ఉన్నట్టు తెలిపారు. జీతంతో పాటు ఇచ్చే ఇన్సెంటివ్ కూడా తప్పకుండా ఇవ్వాలని, ఆ వచ్చే ఇన్సెంటివ్‌లో ఎటువంటి కోతలూ లేకుండా ఇవ్వాలని వారు కోరుతున్నారని ప్రసాద్ అన్నారు. కనీసం వారికున్నా జాబ్ చార్ట్‌ను యథాతథంగా అమలు చేయాలని వారంటున్నారన్నారు. వీరి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే రాష్ట్రవ్యాప్త పోరాట కార్యక్రమాన్ని సైతం దశలవారీగా ప్రణాళికాబద్ధంగా రూపొందించుకున్నారని, పిహెచ్‌సి స్థాయిలో ఆరంభమైన వీరి పోరు 19న జిల్లా స్థాయిలో డిఎంహెచ్‌ఒ కార్యాలయాల దగ్గర నిరసనలు, 21న పోస్ట్ కార్డు, వాట్సాప్, టెలిగ్రామ్స్ ద్వారా తమ సమస్యను ప్రభుత్వానికి తెలియజేసేందుకు సిద్ధమవుతున్నారని వెల్లడించారు. 22న జిల్లా కేంద్రాల్లో ఉద్యమించి అప్పటికీ తమకు న్యాయం జరగక పోతే రాష్ట్ర స్థాయిలో కార్యక్రమం రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు కె.సాహిత్య, కె.సాయినాథ్, ఎస్.వాసవి, పి.మణి, కె.దీప్తి, షేక్ జరీనా, కె.వెంకటలక్ష్మి, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఆరోగ్య సిబ్బంది

ఔట్ సోర్సింగ్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలోని తాగునీరు పారిశుధ్య మిషన్‌లో ఔట్ సోర్సింగ్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు అధికారులు తెలిపారు. రూ.20,000 పారితోషికంతో, ప్రారంభంలో 11 నెలలకు అనంతరం పొడిగించే పద్ధతిన కాంట్రాక్టు విధానంలో పని చేసేందుకు నిర్వహణ సమాచార వ్యవస్థ, ఘన వ్యర్థాల నిర్వహణ, ద్రవ వ్యర్థాల నిర్వహణ, కన్సల్టెంట్ పోస్టు, అకౌంటెంట్‌కం డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్‌లకు డిగ్రీ విద్య అర్హత, 2 నుంచి 5 ఏళ్ల అనుభవం కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు తెలిపారు. దరఖాస్తులు సమర్పించాల్సిన ఆఖరి తేదీ 25-04-2025 అని, మరిన్ని వివరాలకు జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారి వారి కార్యాలయం, లాలాచెరువు, రాజమహేంద్రవరం వారిని స్వయంగా లేదా, 9492122355 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

విపత్తులపై ముగిసిన శిక్షణ

ఉండ్రాజవరం : స్థానిక తహశీల్దారు కార్యాలయంలో మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణా తరగతులు గురువారం ముగిసినట్లు తహశీల్దారు పిఎన్‌డి.ప్రసాద్ తెలిపారు. జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దారు కార్యాలయంలో కొవ్వూరు డిఇఇ కృష్ణనాయక్ ఆధ్వర్యంలో మండల అధికారులకు సూచనలు చేయడంతో పాటు, మండల స్థాయి అధికారులతో వారి శాఖలకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పించారు. అనుకోకుండా సంభవించే ప్రకృతి వైపరీత్యాల సమయంలో వైద్యశాఖ, ఇరిగేషన్, మండల పరిషత్ వంటి పలు శాఖలు పాటించాల్సిన జాగ్రత్తలు, తీసుకోవాల్సిన ముందస్తు చర్యల గురించి వివరించారు. సోమవారం నుండి మండలంలోని గ్రామపంచాయతీలలో మండల స్థాయి అధికారులతో ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారని తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఎం.సందీప్, ఎంపిడిఒ వివివిఎస్.రామారావు, మండల విస్తరణాధికారి కె.ఆంజనేయశర్మ, అధికారులు ఎం.విశ్వాసరావు, ఏడుకొండలు, డి.శారద జ్యోత్స్న, రామకష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ, విసి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బలరామకష్ణ మాట్లాడుతూ రూ.2.66 కోట్ల అంచనా వ్యయంతో సబ్ స్టేషన్ నిర్మిస్తారని, దీంతో రాజానగరం పరిసర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం నివారణకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విసి ప్రసన్నశ్రీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ప్రాంగణాల విస్తరణకు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, ఎస్ఇ కె.తిలక్ కుమార్, ఇఇలు శ్రీధర్ వర్మ, ఎం.రవి కుమార్, వై.డేవిడ్, డిఇ సన్యాసిరావు, ఎఇ సుధాకర్ సిబ్బంది బి.మన్మధరావు, సిహెచ్.రామకృష్ణ, కెఎస్‌డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


సిఫార్సులపై ఎంఎల్ఎతో విసి సంభాషణ

సబ్ స్టేషన్ ప్రారంభంలో ఎంఎల్ఎ బలరామకృష్ణ, విసి ఆచార్య ఎస్.ప్రసన్న మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. శంకుస్థాపనలో పాల్గొని వెళిపోతూ ఎంఎల్ఎ బలరామకష్ణ వెనక్కి వచ్చి విశ్వవిద్యాలయం అభివద్ధికి విద్యా శాఖ మంత్రి లోకేష్, సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. దీనిపై విసి మాట్లాడుతూ యూనివర్శిటీ అభివృద్ధికి కృషి చేయడం చాలా సంతోషం, అయితే ఎంఎల్ఎ చుట్టూ ఉన్న వారితో ఒత్తిళ్లు వస్తున్నాయని విసి తెలిపారు. దీనికి ఎంఎల్ఎ స్పందిస్తూ తన పేరు చెప్పి ఎవరైనా ఉద్యోగాల కోసం రికమండేషన్ చేస్తే చేయవద్దు అని స్పష్టం చేశారు.



శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ బలరామకృష్ణ, విసి ప్రసన్నశ్రీ

కార్టూ'నిజం'



చాగల్లు మండలంలో కలెక్టర్ తనిఖీలు

ప్రజాశక్తి-చాగల్లు

ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు, ఆరోగ్య సేవలు అందించడంలో క్షేత్ర స్థాయిలో సిబ్బంది నిబద్ధత కలిగి విధులను బాధ్యతలని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. గురువారం కలెక్టర్ పి.ప్రశాంతి చాగల్లు మండలంలో ఊనగట్ల గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం తనిఖీ అనంతరం, బ్రాహ్మణగూడెం గ్రామంలో రీ సర్వే తీరు, గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ద్వారా గ్రామ స్థాయిలో మరింత సమర్థవంతంగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య, వారి వివరాలు నమోదు చేసే రికార్డులను పరిశీలించి తగిన సూచనలను చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు అందించే క్రమంలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. మందుల పంపిణీ, వాటికి సంబంధించిన రికార్డుల్ని పరిశీలించి, ఇండెంట్ ప్రకారం నమోదు వివరాలు తెలుసుకున్నారు.

క్షేత్ర స్థాయిలో రీ సర్వే ప్రక్రియ పరిశీలన

అనంతరం బ్రాహ్మణగూడెంలో రీ సర్వే పనులని కలెక్టర్ పరిశీలించారు. రీ సర్వే కోసం క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది పాల్గొనే సమయంలో యజమానులు రైతులు హాజరుకావాలని కలెక్టర్ కోరారు. ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా తెలియజేస్తే వాటిని సరి చేసేందుకు అవకాశం ంటుందన్నారు. సర్వే కి సంబంధించి సంబంధించి గతంలో చేపట్టిన సర్వేపై అభ్యంతరాలు నేపథ్యంలో రి సర్వే చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్‌డిఒ డాక్టర్ రాణి సుస్మిత, జిల్లా సర్వే అధికారి బి.లక్ష్మీ నారాయణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పి.కోమల, తహశీల్దారు ఎం.మెరికమ్మ, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, జిల్లా సర్వైవల్ అధికారి డాక్టర్ టి.రాజీవ్ పాల్గొన్నారు.



తనిఖీల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

'ఎస్‌కెఆర్ క్యాంపస్ మొత్తం విద్యా సంస్థదే'

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

ఎస్‌కెఆర్ క్యాంపస్ మొత్తం విద్యా సంస్థదేనని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై.భాస్కర్, ఎన్.రాజా స్పష్టం చేశారు. కందుకూరి విద్యాసంస్థలను ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా జిఒ నెంబర్ 42 ప్రకారం గత ప్రభుత్వంలో 5 విద్యాసంస్థల్లో 4 విద్యాసంస్థలు ప్రభుత్వ పరం అయ్యాయన్నారు. వీటిలో డిగ్రీ, ఇంటర్ మహిళ కళాశాలలు, ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాల, స్కూల్ ఈ నాలుగు ప్రభుత్వ పరం అయ్యాయని తెలిపారు. వీటిలో ఎస్‌కెఆర్ మహిళా కళాశాలకు సంబంధించి ఎంటైర్ క్యాంపస్ ప్రభుత్వం హ్యాండోవర్ చేసుకుందని, ఇందులో ఉన్న హాస్టల్, బయట ఉన్న బిల్డింగ్‌లు యుజిసి నిధులతో కట్టినవి కాబట్టి అవి కూడా కాలేజీకే చెందుతాయని తెలిపారు. ఇపుడు హితకారిణి సమాజం కరెస్పాండెంట్ హాస్టల్ హితకారిణి సమాజానికి చెందినిదిగా చిత్రీకరించడం మానుకోవాలని, కళాశాలలో డిఇడి బిల్డింగ్‌ను జూనియర్ కళాశాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

స్వాతంత్ర్య సమరయోధుల ఫొటోల ఏర్పాటు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహానుభావులను నిత్యం స్మరించుకోవలసిన బాధ్యత ప్రతి పౌరులపై ఉంటుందని తాడిపర్రు సర్పంచ్ కె.నరేంద్రబాబు అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో, గురువారం గాంధీ, నెహ్రూ, మదర్ థెరిస్సా, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్, భగత్ సింగ్, బుద్ధుడు, అబ్దుల్ కలాం, వివేకానంద, కాటన్, జ్యోతిరావు పూలే వంటి సుమారు 25 మంది స్వాతంత్ర్య సమరయోధుల ప్రతిమలను ఏర్పాటు చేశారు. కత్తుల ప్రకాష్, మట్టా చంటి, కార్యదర్శి పి.ముసలయ్య, శిల్పి జి.ఆదినారాయణ పాల్గొన్నారు.

ఎస్‌సి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల స్వీకరణ

ఉండ్రాజవరం : మండల పరిషత్‌కు కేటాయించిన రుణాల మంజూరుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు పలుకుతున్నట్లు ఎంపిడిఒ వివివిఎస్.రామారావు గురువారం తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్‌సి కార్పొరేషన్ ఛైర్మన్ ఆదేశాల మేరకు ఎస్‌సి కార్యాచరణ ప్రణాళిక 2024-25లో భాగంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని, మే నెల 10వ తేదీ వరకు గ్రామ పరిధి లోని సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఎస్‌సి కుల ధవీకరణ పత్రం కలిగి, ఎపి పౌరుడై ఉండాలని, వయో పరిమితి 21 నుంచి 50 ఏళ్ల వయసు, దారిద్ర్యరేఖకు దిగువ కేటగిరీ కింద ఉండాలని తెలిపారు. ఆధార్ కార్డు, లింక్ అయిన ఫోన్ నెంబర్, రేషన్ కార్డు, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ముగ్గళ్లలో ఉపాధి కూలీకి పాము కాటు

ప్రజాశక్తి - సీతానగరం

ముగ్గుళ్ళ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం ఉపాధి హామీ పని చేస్తున్న ఒక మహిళా కూలీ పాము కాటుకు గురయ్యారు. జక్కల బేబీ తోటివారితో కలిసి పని చేస్తుండగా పాము కాటుకు గురయ్యారు. కూలీలు వెంటనే స్పందించి ఆమెను చికిత్స కోసం సమీపంలోని సీతానగరం గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం వైద్యులు రాజమండ్రి గవర్నమెంట్ హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. ఆమె ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

ఎఎంసి చైర్మన్‌గా నాదెళ్ల శ్రీరామచౌదరి

ప్రజాశక్తి-చాగల్లు

కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ (ఎఎంసి) ఛైర్మన్‌గా టిడిపి మండల అధ్యక్షుడు నాదెళ్ల శ్రీరామ చౌదరి (నాని) నియమితులవడంపై పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2014-19లో అప్పటి సిఎం చంద్రబాబు హయాంలో చాగల్లు గ్రామానికి చెందిన ఆళ్ల హరిచంద్ర ప్రసాద్‌కు ఈ పదవి వచ్చిందని, మళ్లీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారి చేపట్టి చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత చాగల్లు గ్రామానికి చెందిన శ్రీరామ్ చౌదరికి ఎఎంసి పదవి రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



నేరాలు ఘోరాలు

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపర్చిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - శంఖవరం

రెండు రోజుల క్రితం శంఖవరంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసి అవమానపర్చిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ హరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన నిందితుడిని 48 గంటలు తిరగకుండానే అరెస్టు చేసినట్లు చెప్పారు. గ్రామంలో నెలకున్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఎస్పి జి.బిందుమాధవ్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, నిందుతుడిని అరెస్టు చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో సిసి పుటేజీల ఆధారం చేసుకుని విచారణ చేసినట్లు తెలిపారు. శంఖవరం గ్రామానికి చెందిన యువకుడు పడాల వాసు ఈ నెల 14వ తేదీ రాత్రి సమయంలో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించే రీతిలో చెప్పుల దండ వేసినట్లు గుర్తించి అరెస్టు చేశామన్నారు. వ్యక్తిగత కక్షతోనే ఈ ఘటనకు పాల్పడినట్లు, గత నెలలో జరిగిన ఒక సంఘటనను ఆధారంగా చేసుకుని ఈ ఘటనకు పాల్పడినట్లు నిందితుడు విచారణలో వెల్లడించినట్లు తెలిపారు. ఈ కేసులో ముద్దాయికి కఠిన శిక్ష పడేలా మరిన్ని సాంకేతిక ఆధారాలతో లోతైన దర్యాప్తు సాగుతుందన్నారు. శంఖవరంలో శాంతి కమిటీని ఏర్పాటు చేస్తామని, పోలీస్ పికెట్ కొనసాగుతుందన్నారు. ప్రజలంతా శాంతియుతంగా ఉండి, ప్రజాశాంతికి, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా సంయమనం పాటించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఎఎన్ఎంకు గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

బైపాస్ రోడ్డులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పిహెచ్‌సిలో పని చేస్తున్న ఎఎన్ఎం ఎలిపే వెంకటరత్నం తీవ్రంగా గాయపడ్డారు. విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో 216 జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలైన ఆమెను 108లో కాకినాడలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

లారీ డ్రైవర్‌కు జైలు శిక్ష

ప్రజాశక్తి - సామర్లకోట

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతికి కారణమైన లారీ డ్రైవర్‌కి జైలు శిక్ష జరిమానా విధిస్తూ కాకినాడ 5వ కోర్టు న్యాయమూర్తి షేక్ షరీన్ గురువారం తీర్పు చెప్పారు. సామర్లకోట పోలీసుల సమాచారం ప్రకారం.. 2022 నవంబర్ 10వ తేదీన వేట్లపాలెం గ్రామానికి చెందిన చెందిన ఇద్దరు మహిళలు నడిచి వెళుతుండగా పెద్ద బ్రహ్మదేవం రైల్వే గేటు వద్ద అనకాపల్లి జిల్లా గుట్టివాడ గ్రామానికి చెందిన అద్దం భాస్కరరావు తన లారీని వేగంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి చెందారు. దీనిపై ఎస్ఐ సునీత కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం గురువారం న్యాయమూర్తి షేక్ షరీన్ ముద్దాయికి 6 నెలలు జైలు శిక్ష, రూ.5500 జరిమానా విధించారని తెలిపారు.

ఫొటో స్టూడియోలో చోరీ

ప్రజాశక్తి - దేవరపల్లి

దేవరపల్లిలోని ఆర్‌కె డిజిటల్ ఫోటో స్టూడియోలో చోరీ జరిగినట్లు స్టూడియో యజమాని కురేటి రామకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం స్టూడియోకు వచ్చి చూడగా షాప్ షట్టర్ తాళాలు గుర్తు తెలియని వ్యక్తులు బద్దలు కొట్టి, స్టూడియోలో విలువైన పరికరాలు అపహరించినట్టు తెలిపారు. విలువైన మూడు కెమెరాలు, ఒక లాప్‌టాప్, రెండు హార్డ్ డిస్కలను అపహరించారని, వీటి విలువ సుమారు రూ.1,80,000 ఉంటుందని రామకృష్ణ తెలిపారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వి.సుబ్రహ్మణ్యం తెలిపారు.

నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎక్సైజ్ సూపరింటెంట్, జి. అమర్ బాబు తన బందంతో కలిసి గురువారం మండలంలో ఎక్సైజ్ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కామనగరువు గ్రామంలో కామన రామకృష్ణ వద్ద నాటు సారా అమ్మకాలు నిర్వహిస్తున్నందున అతనిని ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి ఎసా స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు. నిందితుడిని రిమాండ్ కు తరలించారు. అలాగే యానాం లిక్కర్ అమ్మకాలు నిర్వహించే పాత నిందితుడు విలస గ్రామానికి చెందిన రాయి రాజేష్ ని అయినవిల్లి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరచగా 129 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ ప్రకారం బైండ్ ఓవర్ చేసినట్లుగా అమలాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్ఐ విటివివి.సత్యనారాయణ తెలిపారు.

రోగులకు పండ్లు, స్వీట్ల పంపిణీ

ప్రజాశక్తి-గోకవరం

టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పుట్టిన రోజు సందర్భంగా గోకవరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు గురువారం పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. జ్యోతుల నవీన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు గాజింగం సత్తిబాబు, ఉంగరాల రాము, ఆసుపత్రి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు, అల్లాడ అరుణ కుమారి, పిట్టా అరుణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. జ్యోతుల నవీన్‌కు అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలగాలని, టిడిపిలో ఉన్నత పదవులు అలంకరించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ వనజ కుమారి, డాక్టర్ రామలక్ష్మి, డాక్టర్ ఝాన్సీ, నాయకులు పోసిన ప్రసాద్, పులపర్తి బుజ్జి, గునిపే భరత్, లాజర్, మేడిశెట్టి వీరబాబు, చీకట్ల రాజు పాల్గొన్నారు.

డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ

ప్రజాశక్తి-చాగల్లు

డిజాస్టర్ మేనేజ్మెంట్‌పై మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమంలో భాగంగా గురువారం చాగల్లులో శిక్షణ ఇచ్చారు. తహశీల్దారు ఎం.మెరికమ్మ, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమంలో మండల స్థాయి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ, స్త్రీ శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య, ఎలక్ట్రికల్, విద్య, పోలీస్, తదితర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ నెల 21 నుండి 23 వరకు ప్రతీ సచివాయంలో శిక్షణ పొందిన మండల స్థాయి అధికారుల ఆధ్వర్యలో గ్రామస్థాయి అధికారులకు మూడు రోజులు శిక్షణ ఇస్తున్నట్లు తహశీల్దారు ఎం.మెరికమ్మ, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి తెలిపారు.

వాహనదారులకు జరిమానా

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం ఎస్ఐ రామ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం రఘుదేవపురంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. ప్రత్యేక తనిఖీల్లో భాగంగా మొత్తం 10 చలానాలు విధించినట్లు ఎస్ఐ రామ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామ్ కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేశామని చెప్పారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకపోవడం వంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారికి జరిమానాలు విధించామన్నారు. ప్రజల భద్రత దష్ట్యా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని ఎస్ఐ స్పష్టం చేశారు. రఘుదేవపురంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసు శాఖ అన్ని చర్యలూ తీసుకుంటోందని ఆయన ఆయన తెలిపారు.

25శాతం సీట్లకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి ౹ రాజమహేంద్రవరం

ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను కేటాయించే ఆర్‌టిఇ చట్టం మేరకు ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కంది వాసుదేవరావు తెలిపారు. తల్లిదండ్రులు/సంరక్షకులు http://cse.ap.gov.in వెబ్‌సైట్‌లో సమాచార బులెటిన్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, వారు తమ దరఖాస్తులను 28.04.2025 నుండి 15.05.2025 లోపు ఆన్‌లైన్‌లో సమర్పించాలని తెలిపారు.

ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-కొవ్వూరు

మందు గుండు సామాగ్రి తయారు చేస్తున్న పరిశ్రమతో పాటు, వీటిని నిల్వ చేసే గొడౌన్ల వద్ద భద్రతా ప్రమాణాలపై అధికారులు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. కొవ్వూరు మండలం ఐ.పంగిడి వద్ద మందు సామాన్లు నిల్వ ఉంచే ప్రదేశం వద్ద గురువారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాద విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుని పరిస్థితులను పరిశీలించారు. అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలోసుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం జరిగిందని అధికారులు కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. ఈ మందు సామాన్లు నిల్వ ఉంచే అనుమతులు మార్చి 31తో ముగిశాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా లైసెన్సుల కాలపరిమితి ముగిసిన వాటిని గుర్తించి సంబంధిత వ్యక్తులు అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునేలా చూడడంతోపాటు సంబంధిత శాఖల రెవెన్యూ, ఫైర్, పోలీస్ స్థానిక సంస్థల బందాలు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట కొవ్వూరు ఆర్‌డిఒ సుస్మిత, తహశీల్దారు దుర్గాప్రసాద్, పోలీస్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

ఘనంగా దొరబాబు పుట్టిన రోజు

ప్రజాశక్తి - సామర్లకోట

పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. దొరబాబు నివాసానికి వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు చేరుకుని దొరబాబుకు పూలమాలలు వేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. భారీ కేక్‌ను కట్ చేయించారు..

అభివృద్ధికి ప్రణాళికలు అవసరం

ప్రజాశక్తి-గోపాలపురం

రాష్ట్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలు ఎంతో అవసరమని ఎంఎల్ఎ, రాష్ట్ర అసెంబ్లీ అంచనాల కమిటీ సంఘ సభ్యులు మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. చిత్తూరు జిల్లా తిరుమల తిరుపతిలో గురువారం దేవస్థానంలో జరిగిన సమావేశంలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, టిటిడి ఇఒ శ్యామలరావు తదితర అధికారులు, సభ్యులు పాల్గొన్న సమావేశంలో ఎంఎల్ఎ మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంఎల్ఎ వెంకటరాజుకు ఘనంగా స్వాగతం పలికారు.

మెడికల్ జోన్ ఏర్పాటుకు పరిశీలన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్

రాజమహేంద్రవరం నగర పరిధిలో మెడికల్ జోన్ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నామని కమిషనరు కేతన్ గార్గ్ పేర్కొన్నారు. నగరంలో సుమారుగా 250కి పైగా ప్రైవేట్ హాస్పిటల్స్, క్లినిక్స్ ఉన్న నేపథ్యంలో, వీటిలో ఎక్కువశాతం దానవాయిపేట ప్రాంతంలో ఉండటంతో పెరుగుతున్న ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు, అంబులెన్స్ రాకపోకల్లో ఆటంకాలు వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం ఐఎంఎ డాక్టర్లు, సిటీ ప్లానర్, చీఫ్ అర్బన్ ప్లానర్లతో ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరానికి సమీపంలో కేంద్రీకృత మెడికల్ జోన్ లేదా హెల్త్ సిటీ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ ప్రతిపాదనకు డాక్టర్లలో ఎక్కువమంది ముందుకు వస్తే త్వరితగతిన నగరానికి సమీపంలోని అనువైన స్థలాన్ని గుర్తించి, హెల్త్ సిటీగా అభివద్ధి చేస్తామని తెలిపారు. ఇది ప్రాథమిక చర్చ మాత్రమే అని, వచ్చే నెల రోజుల్లో మరో విస్తతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలు తీసుకొని ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళతామని అన్నారు. డాక్టర్లు తమ అభిప్రాయాలు, ప్రతిపాదనలు మరియు అవసరాలను ఒక ప్రాజెక్ట్ ప్రపోజల్ రూపంలో సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సిటీ ప్లానరు జి.కోటయ్య, రుడా చీఫ్ ప్లానింగ్ ఆఫీసరు జివివిఎస్ఎన్.మూర్తి మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థుల నమోదుపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - సామర్లకోట, తాళ్లరేవు

మండలంలోని వేట్లపాలెంలో గురు వారం స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్‌ను నిర్వహిం చారు. ఎంఇఒలు శివరామకృష్ణయ్య, పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న రాయితీలు, ప్రాధాన్యతను వివరిస్తూ చైతన్య ర్యాలీ నిర్వహిం చారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మళ్ళ రామకృష్ణ, సర్పంచ్ చిల్లి వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ గోలి శ్రీరామ్‌చౌదరి, హెచ్ఎం అనురాధ, ఎస్ఎంసి ఛైర్మన్ పీతల నాగశివ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో తాళ్లరేవు మండలం కోరంగి పంచాయతీ సీతారామపురంలో ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఒ మంగాయ్యమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ వి.మాధవి, ప్రజా సంఘాల నాయకుడు టేకుమూడి ఈశ్వరరావు, వల్లు రాజబాబు, నాగమణి, ఎం.తాతారావు, కట్టా ఈశ్వరరావు, హెచ్ఎం కె.నాగ కుమారి, నాయకులు టి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

వైద్యానికి అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - సామర్లకోట

కూటమి ప్రభుత్వ పాలనలో వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎంఎల్ఎ నిమ్మకాయలు చినరాజప్ప, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి అన్నారు. గురువారం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక రైతు భవన్లో ప్రభుత్వ ఉద్యోగులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి పాలనలో ప్రభుత్వ వైద్యం ఎంతో మెరుగుపడిందన్నారు. రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో సైతం మెరుగైన వైద్య సేవలను అందించేందుకు సిఎం ఆలోచనలు చేస్తున్నారని అన్నారు. రక్తదాన శిబిరంలో ఉద్యోగులు, సిబ్బంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు.

విద్యా వ్యాప్తితోనే అంబేద్కర్‌కి నివాళి

ప్రజాశక్తి - తాళ్లరేవు

విద్యా వ్యాప్తితోనే డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని అంబేద్కరిస్తు, ప్రముఖ వైద్యురాలు కోరుకొండ భానుమతి అన్నారు. గురువారం మండలంలోని కోరంగి పంచాయతీ పాతకోరంగిలో న్యాయవాది యడ్ల కుటుంబరావు అధ్యక్షతన అంబేద్కర్ జయంతి సభలో ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంలో అందరికీ అన్ని అవకాశాలు కల్పించిన అందరివాడు అంబేద్కర్ అని అన్నారు. వంటింటికే పరిమితమైన మహిళలకు ఆయన అనేక హక్కులు కల్పించారని అన్నారు. ప్రజాసంఘాల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, ఎండియుడబ్ల్యుఎ మండల అధ్యక్షుడు కన్నీడి వెంకటరమణ, ఉపాధ్యాయులు కాశి రవీంద్ర, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, ఎంపిటిసి పోతుల రత్నకుమారి, మాజీ జడ్‌పిటిసి పొన్నమండ రామలక్ష్మి, యానాం మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ పెండెం సూర్యప్రకాష్, పెయ్యల రమేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా నవోదయకు ఎంపికైన చిన్నారి లాస్యను అభినందించి నగదు ప్రోత్సాహం అందజేశారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

గోపాలపురం : జగన్నాథపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎఇ డి.శ్రీనివాసరావు తెలిపారు. ఎపిఇపిడిసిఎల్ నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ నారాయణ అప్పారావు ఆదేశాల మేరకు విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించడం పనుల కారణంగా ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని తెలిపారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్నా

ప్రజాశక్తి - పెద్దాపురం, తాళ్లరేవు

పెద్దాపురం మండలంలోని కాండ్రకోట పిహెచ్‌సి వద్ద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ చేయాలన్నారు. తమ న్యాయమైన కోర్కెలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఊర్మిళ, సౌజన్య, రాజీవ్, కళ్యాణి, సుధారాణి పాల్గొన్నారు. అలాగే తాళ్లరేవు మండలం గాడిమొగ పిహెచ్‌సి వద్ద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెర్సిస్, తనిష్క, హేమంత్, పి.ప్రసాద్, సింధూజ, హేమలత, శాంతి పాల్గొన్నారు.

పెన్షనర్ల హక్కుల పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి - సామర్లకోట

పెన్షనర్ల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నట్టు పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా గౌరవధ్యక్షులు జి.అప్పారావు తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యూనియన్ మండల అధ్యక్షుడు ఆర్‌వి.పల్లేశ్వరరావు అధ్యక్షతన యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల హక్కుల సాధన, వారికీ రావాల్సిన ప్రయోజనాలను త్వరితగతిన అందేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో యూనియన్ గౌరవ సలహాదారులు ఆచంట రామారాయుడు, పి.చంద్రరావు, నాయకులు ఎంవి.వీరభద్రస్వామి, ఎస్ఎం.రామారావు, కెపి.జగదీశ్వర్‌రావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు మండపేట, వల్లూరివారి వీధి, డో.నెం.18-5-7రు కాపురస్తులు బోనగిరి వెంకట రమణ గారి కుమారుడు **బోనగిరి శ్రీనివాస రామారావు** గారి సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,

ఒరిజినల్‌గా నా క్లయింటు తండ్రిగారున్నూ మరియు నా క్లయింటు తండ్రిగారి పెదనాన్న గారున్నూ కలిసికుటుంబ ఆస్తులను విభజించుకొని ది.04-10-1953 సం॥రం తేదీన పారీఖత్తు దస్తావేజు నెం2112/1953న రిజిష్ట్రరీ చేయించుకొనియున్నారు. సదరు పారీఖత్తు దస్తావేజు రీత్యా నా క్లయింటుకు రాబడిన బి-షెడ్యూలు వాటాగా రాబడిన మండపేట గ్రామంలో గల 304.04 చ॥గ॥లు అందలి పెంకుటి మేడభవంతి మరియు మరికొంత భూములు ఇవియే గాక నా క్లయింటు నాన్నగారు వారి స్వార్జి ద్రవ్యంతో ది.18-10-2001 దస్తావేజు నెం.2043/2001న చెన్న నాగవేణి గారి వద్ద నుండి క్రియం పొందిన మండపేట గ్రామం తాలూకు 139.2 చ॥గ॥ల స్థలము అందలి డో.నెం.30-1-39రు గల డాబా యిల్లు సదరు రెండు డాక్యుమెంట్లు రీత్యా దఖలుపడి అనుభవిస్తూ ఉండగా, దర్మిలా నా క్లయింటు నాన్నగారు బోనగిరి వెంకట రమణ గారు 2002 సం॥లోను మరియు నా క్లయింటు తల్లిగారు అయిన లక్ష్మీకాంతం గారు ది.25-04-2014 సం॥రం తేదీన మరణించియున్నారు. వారి మరణాలను ధృవీకరిస్తూ మండపేట మున్సిపాలిటీ వారు Death Certificates లను జారీచేసియున్నారు. వారి మరణానంతరం నా క్లయింటు బోనగిరి శ్రీనివాస రామారావు సోదరీమణులు యలమర్తి మణి, కందుల ధనలక్ష్మి & కోదాటి అన్నపూర్ణ గార్లకు హిందూ వారసత్వ రీత్యా ఒక్కొక్కరికి 1/4 వంతు వావటా దఖలుపడినవి.

దర్మిలా నా క్లయింటు సోదరీమణులు ముగ్గురున్నూ ది.15-12-2018 తేదీన దస్తావేజు నెం.49/2019 రీత్యా వారి యొక్క 3/4 వంతు వాటాను వదులుకుంటూ ఒక హక్కు విడుదల దస్తావేజు నా క్లయింటు పేర్న వ్రాసియున్నారు. సదరు రీత్యా నా క్లయింటు శ్రీనివాస రామారావు గార్కి 304.04 + 139.2 చ॥గ॥లు వెరశి మొత్తం 443.6 చ॥గ॥లు దఖలుపడి సర్వ హక్కులతోను అనుభవించుచున్నారు. నా క్లయింటు తల్లి దండ్రులు మరణించిన సమయంలో వారి యొక్క కుటుంబ సభ్యుల సర్టిఫికెట్‌ను ఆథారిటీ వారి వద్ద నుండి తీసుకొని యుండలేదు. కావున పైన తెలిపిన వారసులము మేమే, మేము తప్ప ఇతరులు ఎవ్వరూలేరు అని చెబుతూ నా క్లయింటు సదరు ఆస్తిపై బ్యాంకులో లోను తీసుకొనదలచినారు. కావునసదరు ఆస్తిపై ఎటువంటి అభ్యంతరము, తనఖాలు, కోర్టు దావాలు వగైరా వున్న యెడల ఈరోజు లగాయతు 7 రోజుల గడువులోగా వ్రాతపూర్వకంగా మరియు Documentary Proofతో మాకు తెలియపరచవలెను. లేనియెడల సదురు ఆస్తిని నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించి తర్వాత జరగబోవు వాటితో నా క్లయింటుకు ఎటువంటి సంబంధం వుండదని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వేగుళ్ళ వెంకటరమణమూర్తి
అడ్వకేట్, డో.నెం.9-4-4, గాంధీనగర్,
కాకినాడ, సెల్: 9866033899
కాకినాడ
ది.17-04-2025

గ్రామపంచాయతీ కార్యాలయము, అల్లవరం

టెండరు నోటీసు

రి.క. నెం. /2025 — తేది. 15-04-2025

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం పరిధిలోని అల్లవరం గ్రామపంచాయతీకి 2025-2026 సం॥నకు అవసరమైన ఈక్రింది అయిటములు సరఫరా నిమిత్తం మరియు గ్రామపంచాయతీ ఏరియాలో ఈ క్రింది చూపబడిన పనులు చేయుటకు అల్లవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ది. 21-04-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి మధ్యాహ్నం 1.00 గం॥ వరకు టెండర్లు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం 02.00 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. కావున ఆసక్తి గల టెండరుదారులు ఈ దిగువ తెలిపిన ధరావతు సొమ్ము చెల్లించి రశీదు టెండరునకు జతపరచి టెండర్లు దాఖలు చేసుకొనవలెను. టెండరు షరతులు తదితర విషయములు గ్రామపంచాయతీ కార్యాలయము పనిచేయు వేళలలో అడిగి తెలుసుకోవలెను. టెండర్లు ఆమోదించుటకు, తిరస్కరించుటకు, ఏ కారణమూ చూపకయే టెండర్లు వాయిదా వేయుటకును, రద్దు చేయుటకును పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

వ.నెం.	వస్తు వివరములు	టెండరు ధరావత్తు
1	2025-2026 సంవత్సరమునకు గాను ముగ్గు, బ్లీచింగు, ఫినాయిలు, సోడియం హైపోక్లోరైడ్ లిక్విడ్ సప్లయి చేయుటకు మరియు ఇతర ప్రజారోగ్య సామాన్లు	రూ. 200.00లు
2	2025-2026 సంవత్సరమునకు గాను స్టేషనరీ సామాన్లు సప్లయి చేయుటకు	రూ. 200.00లు
3	2025-2026 సంవత్సరమునకు గాను మంచినీటి సరఫరాకు సంబంధించి విడిభాగములు సప్లయి చేయుటకు	రూ. 100.00లు
4	2025-2026 సంవత్సరమునకు గాను బుక్స్ మరియు ఫారములు సామాన్లు సప్లయి చేయుటకు	రూ. 100.00లు

గమనిక: *1. టెండర్లు ఏ కారణము చేతనైన రద్దు చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు.*

సం/- **బి.బాల వేణి**
సర్పంచ్, గ్రామపంచాయితీ
అల్లవరం, అల్లవరం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

సం/- **ఎస్.రాజమోహన్**
పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ
అల్లవరం అల్లవరం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

IN THE COURT OF THE HON'BLE V ADDL.JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT :: HYDERABAD.
OS.NO. 4443 of 2023

Between:
Dandu Nagamani ...Plaintiff
AND
Dandu Satyavathy ...Defandant

Smt.Dandu Satyavathy W/o. Late.Dandu Ramalinga Raju Aged about 58 years, Occ: Household, R/o. Bendamurlanka Village, Allavaram Mandal, Konaseema-Ambedkar District, Andhra Pradesh-533210.

The above named plaintiff filed above suit against you, you are hereby summoned to appear before the Honerable Court in the above mentioned suit on **08-05-2025** at **10:30** AM with out fail, failing which the matter will be heard exparte.

BY ORDER OF THE HON'BLE COURT
JAYAPRAKASH KOPPULAPALLI
ADVOCATE
Counsel for the Plaintiff
Office at H.No. 1-8-445, Opp.Lotus Coffee Works, Street No-10, Chikkadpally, Hyderabad, Telangana- 500 020
Cell : 9848920589

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P.No.9/2-25

బిట్వీన్:
తాడిపర్తి రేణుకారాణి, భర్త: నాగమోహన్, ఇందిరానగర్, డో.నెం.5-68-40/5, మామిడివారితోట, తాడేపల్లిగూడెం-5334101. ...పిటీషనర్
మరియు
తాడిపర్తి నాగమోహన్, తండ్రి: తాడిపర్తి సత్యనారాయణ, డో.నెం.5-199, R/o. రాఘవేంద్ర నగర్, బొమ్మూరు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, రాజమండ్రి రూరల్ మండలం, తూర్పుగోదావరి జిల్లా-533125, ఎ.పి. ...రెస్పాండెంట్

పై నెంబరు గ్రంథములో పిటీషనరు గారు శ్రీ కోర్టు వారి ఎదుట హజరుకావాలని పలుమార్లు కోర్టు వారి ద్వారా నోటీసు పంపినప్పటికీ మీరు కోర్టు నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నారనినిన కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.22-04-2025వ తేదీ మంగళవారం నాటికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥10:30 ని॥ల లగాయితు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

ఎం.గోపాలరావు
పిటీషరు తరుపు న్యాయవాది,
తాడేపల్లిగూడెం, తాడేపల్లిగూడెం.
17-4-25. సెల్: 9490648497

DATE OF BIRTH CHANGE

I, Guntu Satyanarayana, S/o Nageswararao, Residening at 2-72, Ambedkar Veedhi, Thimmarajupalem, Nidadavole Mandal, East Godavari Dist., A.P Do hereby inform to the Public that **my Date of birth is wrongly mentioned in my passport No. L9290292 as 10-04-1987. My original Date of Birth is 16-02-1987.** So Please conseder my Orignal Date of Birth is **16-02-1987.**

మహారాజశ్రీ కాకినాడ 3వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S. 156/2024

Between:
శొంఠెణం అమ్మాజీ, వగైరా -అప్పిలెంట్లు
AND
శొంఠెణం నాగమణి, W/o. చెల్లయ్యాచార్యులు, డోరు నెం. 1-199, అచ్చంపేట, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా. *-3వ రెస్పాండెంటు*

కాకినాడ 7వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఫయిలు O.S. 696/2019 దావా తీర్పు పయిన అప్పిలెంట్లు దాఖలు చేసిన పై నెంబరు అప్పీలులో పైన తెలిపిన 3వ రెస్పాండెంటుకు ఎన్ని పర్యాయములు అప్పీలు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు 3వ రెస్పాండెంటు పై కోర్టు వారి ఎదుట **ది. 23-4-2025వ సం॥రం తేదీని పగలు గం॥ 10.30 ని॥లకు** హాజరయి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ పరోక్షముమందు తీర్మానించబడునని యింధు మూలంగా తెలియపర్చడమయినది.

కాకినాడ **అల్తాఫ్ మహమ్మద్**
12-4-2025 అప్పిలెంట్లు తరపు అడ్వకేటు

In the Court of the II Additional Senior Civil Judge, Kakinada
E.P. No. 64/2024 in **O.S. No. 98/2020**

Between:
Kumpatla Swarna Kumari and Others *...DHrs/ Plaintiffs*
AND
Palivela Sarajayamani & Others *...JDrs/ Defendants*

To:
JDr-6: Vemagiri Prakasarao, S/o. (late) Peda Devanandam, Christian, D.No. 4-602, Markandeyapuram, Anaparthi, Anaparthi Mandal.

పై నెంబరు అమలు గ్రంథములో 6వ JDr అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 09-05-2025వ తేదీన** వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.సుబ్రహ్మణ్యం
వి.వి.వి.ఎస్.ఎల్.కిరణ్
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, కాకినాడ
సెల్: 9849715132

In the Court of the VII Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 906/2024

Between:
Pallela Venkata Ramana *...Plaintiff*
AND
Kundala Nageswara Rao and another *...Defendants*

To:
Defendants:
D-1: Kundala Nageswara Rao, S/o. Chandra Rao, Business, R/o. D.No. 70-3/3, Gollalapeta, Ramanayya peta, Kakinada - 533005.
D-2: Sukla Rambabu, S/o. (late) Ramu, Business, R/o. D.No. 10-294, E.W.S.-29, APIIC Colony, Ramanayyapeta, Kakinada - 533005.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 02-05-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

PALLELA VEERA VENKATA SATYANARAYANA
P.MAHALAKSHMI
Advocates, D.No. 2-189
Opp: 3 APSP, Kakinada
Cell: 9866772019

ప్రకటన
మహారాజశ్రీ పాలకొల్లు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.A.No.89/2016 in E.P.No.69/2012 in O.S.No.358/2006

బిట్వీన్:
మైలె కిషోర్ బాబు ...పిటీషనర్ /ఆక్షన్ పర్చేసర్
మరియు
1. మైలె బాబు ...డి. హెచ్. ఆర్
2. గొల్లమందుల సూర్యకాంతమ్మ (డైడ్)
3. గొల్లమందుల వెంకటేశులు
4. గొల్లమందుల పెద్దిరాజు
5. గొల్లమందుల మైఖేశ్వరరావు
6. గొల్లమందుల యాకోబ్‌రాజు
7. కుసుమే విజయ లక్ష్మి
8. జిల్లెల్ల మారతమ్మ
9. ఉన్నమట్ల మణికుమారి ...జె.డి. ఆర్స్

పై నెంబరు పిటీషన్లో 3,5,6 మరియు 9వ జె.డి.ఆర్స్ ఎన్ని పర్యాయాలు శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశపూర్వకంగా నోటీసులు అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేసియున్నారు. పిటీషన్ ది.26-06-2025వ తేదీనకు వాయిదా అయివున్నది. కావున మీరు వ్యక్తిగతంగా గాని లేదా మీ పరోక్షమున ప్లీడరు గారి ద్వారా గాని **ది.26-06-2025వ తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ వాదన దాఖలు చేసుకొనవలెను.** సదరు పిటీషనుకు మీరు హాజరు కాని ఎడల మీ పరోక్షమున పిటీషను గ్రంధము జరుపబడునని తెలియచేయడమైనది.

(By Order)
దిరిశాల ఎన్.వి.హరగోపాల్
B.Com., L.L.B.,
న్యాయవాది, పాలకొల్లు.
ది.16-4-25. సెల్: 9989006916

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
G.W.O.P. 27/2025

Between:
కన్నూరి అరుణశ్రీ **-పిటీషనరు**
(In the matter of కన్నూరి రుతిక నాగ తనుశ్రీ, D/o. అరుణశ్రీ, డో.నెం. 1-95, మన్యంవారిపాలెం, జగ్గంపేట మండలం, being minor represented by guardian mother పిటీషనరు కన్నూరి అరుణశ్రీ, W/o. ప్రసాదు)
AND
Nil **-రెస్పాండెంట్లు**

ఈ నెంబరు పిటీషనులో మైనరు తాలూకు షెడ్యూలు దాఖలా ఆస్తిని మైనరు యొక్క చదువు నిమిత్తమున్ను, పోషణ నిమిత్తమున్ను అవసరము కలిగి మైనరు తరపున గార్డియన్ అయిన పిటీషనరు విక్రయించుటకు పర్మిషను యిప్పించమని పై నెంబరు పిటీషను దాఖలు చేసినందున ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల **ది. 08-5-2025వ తేదీని ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరై తెలియపరచుకోవలెను. లేని యెడల ఆక్షేపణలు లేవని పరిగణించబడును.

షెడ్యూలు

యిదివరలో తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, జగ్గంపేట సబ్ రిజిష్ట్రీ, మన్యంవారిపాలెం గ్రామపంచాయతి, మన్యంవారిపాలెం గ్రామం, జిరాయితీ మెర్క భూమి స.నెం. 73/1, పూరా య. 1-49 ట్లులో మధ్య దర్మిలా సబ్ డివిజన్ కాబడిన ఆర్.ఎస్. నెం. 73/1ఎ లో య. 0-47 ట్లులో తూర్పు వైపున య. 0-23 1/2ట్లు లేక 0-094 హెక్టార్లు భూమికి హద్దులు.
తూర్పు: నక్కా సత్యనారాయణ భూమి. **దక్షిణం:** గోమాడ రామలక్ష్మి భూమి. **పడమర:** కన్నూరి మనీషా రామసాయి దుర్గకి గిఫ్టు ఇచ్చిన భూమి. **ఉత్తరం:** కన్నూరి చెల్లయ్యమ్మ గారి భూమి.
సదరు హద్దుల మధ్య భూమి అందుగల సమస్త *యీజిమెంటు హక్కులతో సహా.*

పిటీషనరు తరపు న్యాయవాదులు
సాదే నరసింహారావు
బి.ఎస్.ఎన్.మూర్తి
పెద్దాపురం అడ్వకేట్స్, రామారావుపేట
12-4-25 పెద్దాపురం, సెల్: 98850 84194

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
G.W.O.P. 26/2025

Between:
కన్నూరి ప్రసాదు **-పిటీషనరు**
(In the matter of కన్నూరి మనీషా రామసాయి దుర్గ, D/o. ప్రసాదు, డో.నెం. 1-95, మన్యంవారిపాలెం, జగ్గంపేట మండలం, being minor represented by guardian Father పిటీషనరు కన్నూరి ప్రసాదు)
AND
Nil **-రెస్పాండెంట్లు**

ఈ నెంబరు పిటీషనులో మైనరు తాలూకు షెడ్యూలు దాఖలా ఆస్తిని మైనరు యొక్క చదువు నిమిత్తమున్ను, పోషణ నిమిత్తమున్ను అవసరము కలిగి మైనరు తరపున గార్డియన్ అయిన పిటీషనరు విక్రయించుటకు పర్మిషను యిప్పించమని పై నెంబరు పిటీషను దాఖలు చేసినందున ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల **ది. 08-5-2025వ తేదీని ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరై తెలియపరచుకోవలెను. లేని యెడల ఆక్షేపణలు లేవని పరిగణించబడును.

షెడ్యూలు

యిదివరలో తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, జగ్గంపేట సబ్ రిజిష్ట్రీ, మన్యంవారిపాలెం గ్రామపంచాయతి, మన్యంవారిపాలెం గ్రామం, జిరాయితీ మెర్క భూమి స.నెం. 73/1, పూరా య. 1-49 ట్లులో మధ్య దర్మిలా సబ్ డివిజన్ కాబడిన ఆర్.ఎస్. నెం. 73/1ఎ లో య. 0-47 ట్లులో పడమర వైపున య. 0-23 1/2ట్లు లేక 0-094 హెక్టార్లు భూమికి హద్దులు.
తూర్పు: కన్నూరి రుతిక నాగ తనుశ్రీకి గిఫ్టు యిచ్చిన భూమి. **దక్షిణం:** రొంగల దుర్గమ్మ గారి భూమి. **పడమర:** రోడ్డు. **ఉత్తరం:** కన్నూరి చెల్లయ్యమ్మ గారి భూమి.
సదరు హద్దుల మధ్య భూమి అందుగల సమస్త *యీజిమెంటు హక్కులతో సహా.*

పిటీషనరు తరపు న్యాయవాదులు
సాదే నరసింహారావు
బి.ఎస్.ఎన్.మూర్తి
పెద్దాపురం అడ్వకేట్స్, రామారావుపేట
12-4-25 పెద్దాపురం, సెల్: 98850 84194